జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 15-5-2025 పేజీలు : 8

జగిత్యాల,మే 14, (ప్రజాజ్యోతి)

యాడాది కష్టపడి మామిడి పంటను పండించి మామిడి రైతులు పంటను మార్కెట్ కు తీసుకువస్తే రైతులను వ్యాపారులు సిండికేట్ తో వ్యాపారులందరూ ఒకటై తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. జగిత్యాల మ్యాంగో అం టేదేశంలో చాలా పేరుగాంచింది. జగిత్యాల మ్యాంగో అంటే ఒక ట్రెండ్. ఇంత పెద్ద మార్కెట్ అయినా కానీ రైతులకు మాత్రం జేబు చిల్లు పడేలా ఉంది. దీనిపై మార్కెట్ అధికారులు కార్యదర్శి మార్కెట్ కమిటీ వారు తగు శ్రద్ధ వహించి రైతులకు తగు రేటు ఇప్పించి న్యాయం చేయాలని రైతులు కోరుకుంటున్నారు. సంవత్సరకాలం కాపాడి పండించిన మామిడి పంటను జగిత్యాల మార్కెట్ కు తీసుకు వస్తే వ్యాపారులందరూ ఒక్కటై సిండికేట్ ఏర్పడి రేటు తగ్గించి కొంటున్నారు.ఇలా చేయడం వల్ల రేటు లేక మామిడి రైతులు మామిడి కాయలు వదిలి వెళ్తున్న పరిస్థితి జగిత్యాల మామిడి మార్కెట్లో నెలకొంది.గత ఐదు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టాలలో కొట్టి మిట్టాడుతున్నారు.



# మామిడి రైతుల కంట కన్నీరు

8 లో..

- జగిత్యాల మామిడి మార్కెట్లో వ్యాపారుల చెప్పిందే వేదవాక్కు
- మార్కెటుకు మామిడి కాయలు తెచ్చిన రేటు లేక లబోదిబో అంటున్నా రైతులు
- వ్యాపారుల సిండికేట్ తో నిండా మునిగిపోతున్న మామిడి రైతులు
- తెచ్చేముందు ఒక రేటు మార్కేట్ కు మామిడికాయ తీసుకోచ్చిన తరువాత ఒకరేటు
- తర్వాత మామిడికాయ ఎందుకు పనికి రాకుండా చేస్తున్నవైనం.
- అమ్మబోతే అడవి కొనబోతే కొరివి దిక్కుతోచని పరిస్థితుల్లో మామిడి రైతన్నలు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



## అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు
- తడిచిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తాం
- పంట నష్టం అంచనాలను తయారు చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశం

4 లో..

## స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక బలోపేతం



- ప్రభుత్వ శిక్షణలు, పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..

# అరుదైనా రక్త దాతకు అభినందానాలు

**- అత్యవసర సమయంలో చాలా అరుదైన రక్త దానం చేసిన కోరుట్ల యువకుడు సమీర్**

**- కోరుట్ల సోషల్ సర్వీస్ సోసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అమెర్ ఖాన్**




**కోరుట్ల మే 14 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కోరుట్ల కి చెందిన గర్భిణీకి ప్రసవ నిమిత్తం అత్యవసర పరిస్థితిలో చాలా అరుదైనా రక్తం ఓ నెగెటివ్ రక్త అవసరం అని వైద్యులు తెలపగా వారి బంధువులు కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అమెర్ ఖాన్ నుసమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి తన గ్రూప్ సభ్యుడైనా సమీర్ కి సమాచారం ఇవ్వగా వెంటనే రక్త నీదికి వెళ్లి రక్త దానం చెయ్యడం జరిగింది.రక్త దానం చేసిన సమీర్ ని గ్రూప్ సభ్యులు, మొహమ్మద్ జీషాన్, మొహమ్మద్ సుఫియాన్, సమాజిక కార్యకర్త రియాజుద్దీన్, షా ఖాన్, శాను,గర్భిణీ బంధువులు తదితరులు అభినందించారు.

## బద్దం తిరుపతి రెడ్డిని ఆత్మీయంగా కలిసిన సురభి నవీన్ కుమార్



**కోరుట్ల మే 14 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల మండలం జోగిన్ పల్లి మాజీ ఉప సర్పంచ్, బిజెపి నాయకులు బద్దం తిరుపతి రెడ్డి నివాసంలో సత్యనారాయణ వ్రతం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ బుధవారం తిరుపతి రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలిశారు. సురభి నవీన్ కుమార్ వెంట కోరుట్ల మండలం బీజేపీ అధ్యక్షులు పంచరి విజయ్ కుమార్, మేట్ పల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు బోడ్ల రమేష్, మేట్ పల్లి మండలం బీజేపీ అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు సురభి నవీన్



**కోరుట్ల మే 14 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్స్ లో బుధవారం జరిగిన మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామ బీజేపీ నాయకులు చిలివేరి మల్లేష్ మేనల్లుడి వివాహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గం నాయకులు సురభి నవీన్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మెర్పల్లి మండలం బీజేపీ అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, మేట్ పల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు బోడ్ల రమేష్, కోరుట్ల పట్టణ మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్, కోరుట్ల పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, బీజేపీ సీనియర్ నాయకులు, బిజేపీ, బిజెవైయం, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలో ఎంపీఓ విచారణ

**–మల్టీపర్పస్ వర్కర్ల ఆన్లైన్ నమోదు అవకతవకలపై ఫిర్యాదు-పూర్తి నివేదిక ఉన్నతాధికారులకు పంపిస్తాము**

**-ఇల్లందకుంట ఎంపీ ఓ రాజేశ్వరరావు**





**ఇల్లందకుంట,మే14( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్లు – పారిశుద్ధ్య కార్మికుల వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్ లైన్ లో తమ పేర్లు నమోదు చేయలేదని, తమకంటే జూనియర్లకు ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసి అవకతవకలకు పాల్పడినారని జిల్లా పంచాయతీరాజ్ అధికారికి మల్లేష్, కళ్యాణ్ పిర్యాదు చేశారు.. దానిలో భాగంగా ఇల్లందకుంట ఎంపీడీవో రాజేశ్వరరావు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు... దీంతో ఆన్ లైన్ లో పేరు నమోదు అయిన వారికి ఆన్ లైన్ లో నమోదు కానటువంటి కార్మికులకు వారి బంధుమిత్రులకు కలిసి పెద్ద ఘర్షణ జరిగింది.. దీంతో పోలీసులకు సమాచారం తెలియడంతో ఇల్లందకుంట ట్రైనీ ఎస్సై దీపక్ కుమార్ పోలీస్ సిబ్బంది హాజరై ఇరువర్గాలను సముదాయించి విచారణ పూర్తయ్యే విధంగా చొరవ తీసుకొని విచారణ చేపట్టారు.. విచారణలో ఫిర్యాదు చేసిన మల్లేశం టెంపరరీ కాంట్రాక్టు కింద గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని, కళ్యాణ్ అనే కార్మికుడు తన బాబాయి మృతి చెందగా అతని ప్లేస్ లో గత ఏడు నెలలుగా పనిచేస్తున్నాడని వీరిద్దరూ ఆన్ లైన్ లో నమోదు చేయడానికి అర్హులు కారని విచారణలో తేలినట్లు ఎంపీవో రాజేశ్వరరావు తెలిపారు.. విచారణలో తేలిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తామని మిగతా నిర్ణయం ఉన్నతాధికారులు తీసుకుంటారని తెలిపారు.

# స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక బలోపేతం

**ప్రభుత్వ శిక్షణలు, పథకాలు సద్వినియోగం చేసుకోవాలి**

**ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో ,మే 14, (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం అందజేస్తున్న శిక్షణలు, పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.తిమ్మాపూర్ ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో గత నెల 12 నుండి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారథ లక్ష్యంగా, వారు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో విభిన్నంగా ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆటోలను పైసా ఖర్చు లేకుండా నడుపుకోవచ్చుని, తద్వారా రోజు వారి ఆదాయం సంపాదించవచ్చుని అన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందవచ్చుని సూచించారు. జీవన ప్రమాణానికి, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం అవసరమైన ఈ రోజుల్లో స్వయం ఉపాధి మహిళలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ఇదివరకే కరీంనగర్లో ఎన్నో సంవత్సరాలుగా ఆటో డ్రైవింగ్ వృత్తిలో రాణిస్తున్న పలువురు మహిళా ఆటో డ్రైవర్లు ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత మహిళలు ఆటోలు కొనుగోలు చేసేందుకు రుణ సదుపాయం కల్పించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బృందాలకు ఎలక్ట్రికల్ ఆటో రంగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ గా మహిళలు రాణిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని, డ్రైవింగ్ రంగంలోకి మరింత మంది మహిళలను ఆకర్షించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవింగ్ రంగంలో రాణిస్తున్న మహిళలు వారి అభిప్రాయాలను వెల్లడించారు.అనంతరం శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లు ఆటో నడుపుతుండగా జిల్లా కలెక్టర్ ప్రయాణించారు. మహిళా ఆటో డ్రైవర్ల శిక్షణకు సహకరించిన బజాజ్ బృందాన్ని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, రాజ కిషన్ రెడ్డి, బజాజ్ కంపెనీ మేనేజర్లు అనిల్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



# గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా కొనుగోలు చేస్తున్నాం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

-13 మే నాటికి 2024 లో 2,11,449 మెట్రిక్ టన్నులు, 2023 లో 88,930 మెట్రిక్ టన్నుల వద్ద కొనుగోలు

-ప్రస్తుత సంవత్సరం 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నుల వద్ద కొనుగోలు పూర్తి

-నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు-చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తాం

-రైతులు అనవసర ఆందోళన చెందవద్దు-ధాన్యం కొనుగోలు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -14: గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా రైతుల పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 13 నాటికి 2022-23 లో 11 వేల 26 మంది రైతుల నుంచి 88 వేల 930 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 11 శాతం చెల్లింపులు, 2023-24 లో 28 వేల 427 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల 449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 72 శాతం చెల్లింపులు చేయగా ప్రస్తుత సంవత్సరం 29 వేల 206 మంది రైతుల నుంచి 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 82% చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు.మే 13 నాటికి గతం కంటే ఎన్నో రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి చేయవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వార్షిక రుణ ప్రణాళిక రూ.13378.17 కోట్లు ఖరారు

-ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

-ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్2024 నుండి మార్చి 2025 వరకు రూ.11627.04 కోట్ల రుణాలు మంజూరు

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో, మే 14, (ప్రజాజ్యోతి): బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 నెల వరకు రూ. 11627.04 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 4829.61 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 2092.79 కోట్లు, విద్యా రుణాలకు రూ.17.11 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.166.21 కోట్లు, మరియు ఇతర రంగాలకు సంబంధించి రూ. 4521.32 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 108.31 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిధి కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.13378.17 కోట్లు తో కలెక్టర్ ఆవిష్కరించారు. వ్యవసాయ అవసరాల కోసం రూ.5157.33 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.3239.40 కోట్లు, విద్యా రుణాలు రూ.49.50 కోట్లు, గృహ రుణాలు రూ.310.50 కోట్లు, ఎగుమతి రంగాలకు రూ.6.40 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలు రూ.20.32 కోట్లు, పునరుత్పాదక ఇంధనం రూ.50.97 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగానికి రూ.255 కోట్లు, ఎస్ హెచ్ జి లోన్స్ 875 క్రోస్ ఇతర రంగాలకు గాను రూ.3413.75 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కోసం స్వీకరించిన దరఖాస్తులను బ్యాంకర్లకు పంపించడం జరిగిందని అడిషనల్ అన్నారు. ఈ దరఖాస్తులు అన్ని పరిశీలించి అర్హత గల లబ్ధిదారుల వివరాలు మూడు రోజుల్లోగా సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్బీఐ అధికారి సాయితేజరెడ్డి, డిడిఎం ఎస్.జయప్రకాష్ ఫ్రం నాబార్డ్ , ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, యుబిఐ ఏజీఎం, టీజీబీ ఆర్ ఎం బాల నాగు, కెడీసీసీబీ డీజీఎం, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కోఆర్డినేటర్స్ కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డిఏఓ భాగ్యలక్ష్మి, డిడబ్ల్యూఓ సరస్వతి, డిడి ఉద్యాన శాఖ శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డిఏ సునీత,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా యువ వికాసం

# అర్హుల జాబితా ఎంపిక

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -14: రాజీవ్ యువ వికాసం కోసం పథకం క్రింద అర్హుల జాబితా ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం క్రిందస్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అర్హులైన దరఖాస్తుల వివరాలను బ్యాంకర్లు వెంటనే సంబంధిత ఎంపీడీఓ లకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు అందించిన జాబితాను ఎంపిడిఓ పరిశీలించి గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్ ద్వారా ఇతర రుణాలు, యూనిట్ల ఏమైనా పొందు ఉన్నారా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందో పరిశీలించి తుది అర్హుల జాబితాను పారదర్శకంగా ఎంపిక చేసి ఎమ్మెల్యేలకు త్వరితగతిన రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న కాల్వల రిన్నోవేషన్, కాల్వలలో ఉన్న పిచ్చి మొక్కలు,చెత్త తొలగింపు, అక్కడక్కడ మరమ్మత్తు పనులను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

# వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ బ్యూరో, మే 14, (ప్రజాజ్యోతి):జిల్లాలో ఇదివరకే మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం గృహ నిర్మాణ సంస్థ అధికారులతో, ఎంపీడీవో లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొదటి దఫా మంజూరైన 2027 ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు. ఈ వారాంతంలోగా అన్ని ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రోజుల్లోగా మంజూరైన అన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాలని అన్నారు. హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను ఈనెల 25 లోగా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఆర్డిఓ వేణు మాధవ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహం బాలికకు కాంస్య పతకం



**కరీంనగర్ బ్యూరో, మే 14, (ప్రజాజ్యోతి):(**
పభుత్వ బిసి బాలికల హాస్టల్లో ఉంటూ ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న సిరిచందన డెహ్రాడూన్ లో జరిగిన ఏసియన్ పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. ఏసియన్ యూనివర్సిటీ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సిరి చందనను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిరిచందనను బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ అభినందించారు.

## మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**70 లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం**

**వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -14:**
మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు.వృద్ధాశ్రమంలో నిరాదరణ లో ఉన్న 50 వయోవృద్ధులు మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యతను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు తో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి శోభ ,కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు**

**- తడిచిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తాం**

**- పంట నష్టం అంచనాలను తయారు చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే-14:**
అకాల వర్షాల కారణంగా జిల్లాలో నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం పూర్తి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.అకాల వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న పంట వివరాలను సేకరించి రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం పై నివేదిక అందించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాల కారణంగా ఏ రైతు నష్టపోకుండా ప్రభుత్వం తమ వంతు సహకారం అందిస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమ మన అందరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష-ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా కల్పించాలి**

**- ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలి**

**- డిసెంబర్ నాటికి సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిర్మూలించేలా కార్యాచరణ**

**- యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు , సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే -14:**
మన గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం మనందరి బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు , సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన గ్రామాల పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్య భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది క్షేమం, కుటుంబ భద్రత చూడాల్సిన అవసరం మనందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని గ్రామాలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ లైన ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా గ్రామ పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఎం.జే.జే.బి.వై, పి.ఎం.ఎస్.బి.వై పోస్టల్ వినియోగించుకొని బీమా తప్పనిసరిగా చేయించాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్ గా సమీపంలోనే ఆరోగ్య కేంద్రంలో అవసరమైన హెల్త్ చెకప్ చేయించాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. గ్రామాలలో ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చెత్తను ఇంటి వద్దనే వేరువేరు చేయుట, తడి చెత్తతో ఎరువుల తయారీ, ఆదాయ ఎలా సమీకరించుకోవాలి వంటి అంశాలను కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెస్ ప్లాస్టిక్ నివారణకు కార్యాచరణ సిద్ధం చేయాలని, డిసెంబర్ నాటికి జిల్లాలో ఎక్కడ గ్రామాలలో సింగిల్ చేసేది ప్లాస్టిక్ ఉండటానికి వీలులేదని, రోడ్లపై ఎక్కడ ప్లాస్టిక్ చేత కనపడవద్దని కలెక్టర్ తెలిపారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ శిక్షకులు కిషన్ స్వామి , ఫణీంద్ర, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు, ఎంపీడీవోలు మండల పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలు, సఖి కేంద్రాన్ని సందర్శించిన మహిళా కమిషన్ మెంబర్




**కరీంనగర్ బ్యూరో, మే 14, (ప్రజాజ్యోతి):**
శక్తి సదన్, సఖి,కారాగారాలను సందర్శించాలన్న జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ లోని జిల్లా కారాగారాన్ని, సఖి కేంద్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు బుధవారం సందర్శించారు.జిల్లా జైలులో మహిళా ఖైదీలతో మాట్లాడి వారికి ఏర్పాటు చేసిన సదుపాయాలు, అందిస్తున్న ఆహారం, వైద్య సేవలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీల ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన అగరబత్తుల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు.సప్తగిరి కాలనీలోని సఖి కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.మహిళా కమిషన్ సభ్యురాలు వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, కోఆర్డినేటర్ శ్రీలత ఉన్నారు.


## హై మాస్క్ లైటింగ్ ఏర్పాటు కోసం కమిషనర్ కి వినతి




**జమ్మికుంట, మే14( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపురం 15వ వార్డులో హై మాక్స్ లైటింగ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యని పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పాతకాల ప్రవీణ్ వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కేశవపురం మీదుగా వల్భాపూర్ నర్సింగాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు లైటింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని పెద్ద ప్రమాదాలు సంభవించక ముందే కేశవపురంలో రోడ్డు 4 కూడలి వద్ద హై మాక్స్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సజ్జు, సురేష్, రమేష్, నవీన్, రాజకుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మాచనపల్లి లో అనుమానితునికి దేహశుద్ధి

**జమ్మికుంట, మే14( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో అర్ధరాత్రి ఇంట్లోకి చొరపడడానికి వచ్చిన ఓ వ్యక్తికి ప్రజలు దేహశుద్ధి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచనపల్లి గ్రామానికి చెందిన బండారి సమ్మయ్య అనే వ్యక్తి మంగళవారం రాత్రి వర్షం పడుతున్న సమయంలో బర్రెలకు గడ్డి వేసి పరదా కప్పుతుండగా గుర్తుతెలియని ఆరుగురు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై వచ్చి ఇంటిలోకి చొరబడడానికి వస్తుండగా గమనించి ఎవరు అని



ప్రశ్నించగా అందరూ పారిపోతుండగా గ్రామస్తులు ఓ వ్యక్తిని పట్టుకొని తాళ్లతో కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారని తెలిపారు. పట్టుబడిన వ్యక్తి గతంలో వారి ఇంటికి ఎలక్ట్రికల్ పనిచేయడానికి వచ్చిన రాజుగా గుర్తించామని తెలిపారు. ఈ విషయాన్ని జమ్మికుంట పోలీసులకు తెలుపగా వారు వచ్చి అతనిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు జమ్మికుంట సీఐ రవి తెలిపారు.

## మహిళా మెడలో బంగారం అపహరణ

**జమ్మికుంట, మే14( ప్రజాజ్యోతి ):** మహిళ మెడలో తులం బంగారం అపహరించిన సంఘటన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసు కుంది.. జమ్మికుంట పట్టణ సీఐ రవి వివరాలు.. కొత్తపల్లికి చెందిన ఇజుమూరి వెంకటలక్ష్మి (85) ఉదయం 5 :30 గంటలకు లేచి ఆరుబయట



కూర్చోగా గుర్తు తెలియని వ్యక్తి ఏదో మాయ మాటలు మాట్లాడుతూ మెడలో ఉన్న తులం గోపి తాడు అపహరించి వెళ్లాడని తన కుమారుడు వెంకట సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోచమ్మ బోనాల జాతర



**కోనరావుపేట: మే.14(ప్రజా జ్యోతి):** మండలంలోని నాగారం గ్రామంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత నల్ల పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పురవీధుల నుండి తిరుగుతూ పోత రాజుల ఆటపాటలతో పోచమ్మ ఆలయనికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు ఇ కార్యక్రమంలో మాల మహానాడు సంఘ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# అధ్యక్ష పదవి ఏ లక్ష యాభై వేలు

**- ఒక్క చెక్కుతో రాజకీయాలకు చెక్- అసోసియేషన్ ఎన్నికలకు రాజకీయ రంగు**

**- అసోసియేషన్ కు "సొమ్ము" చేరేనా- ఖరీదైన ఎన్నికలకు చిరునామా గా హుజురాబాద్**



**హుజురాబాద్, మే 14, ప్రజా జ్యోతి :** ఎన్నిక ఏదైతే ఏంది... కరెన్సీ దే పై చేయి... అసోసియేషన్ ఎన్నికలకు రాజకీయ రంగు అంటుకుందా... పలు పార్టీల నాయకులే అసోసియేషన్ లో రాజకీయాలు చేస్తున్నారా... నోటిస్తే ఓటేస్తాం... లేదంటే మానేస్తాం... ఇది మా నైజం... అనే విధంగా ఉద్యమాల పురటి గడ్డపై కరెన్సీ విన్యాసాలు నిత్య కృతంగా మారుతున్నాయి... పార్టీ లేదు... వ్యక్తి లేదు... పైసలు ఉన్న వారిదే అధ్యక్ష పదవి... గతంలో దేశవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ఎన్నికలు చూసిన ఈ ప్రాంత ప్రజలకు ఒక అసోసియేషన్ ఎన్నిక ఎలా చౌకగా కనిపిస్తుంది అనుకున్నారో.. లేదా ఈ ఎన్నికలను ఎందుకు ఖరీదైన ఎన్నికగా మార్చకూడదని అనుకున్నారో తెలియదు గాని ఆ పదవిని లక్ష 50 వేల రూపాయలకు అమ్మేశారు... ఒక వ్యక్తిపై గెలిచేందుకు ఒక ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించిన హుజురాబాద్ ప్రజలు అమ్ముడుపోరు అని నిరూపించిన ఈ ప్రాంత ప్రజలే ప్రస్తుతం ఒక అసోసియేషన్ ఎన్నిక కోసం కొంత డబ్బులకు లొంగిపోవడం విచిత్రంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. గెలుపు ఓటములు స్ఫూర్తిగా తీసుకోవాల్సింది పోయి గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని ఖర్చు ఎంతైనా పట్టించుకునేదే లేదంటూ లక్షలు వెచ్చిస్తున్నారు. ఒకప్పటి ఉద్యమ స్ఫూర్తి నశించిందో... లేక కాసుల కడలిలో కొట్టుకుపోతున్నారో తెలియదు కానీ నోట్ల కట్టలే విజయం సాధించాయి. హుజురాబాద్ ప్రాంతం అంటేనే చైతన్యవంతమైన ప్రాంతంగా చెప్పే మేధావులు సైతం నెవ్వరపోయే పరిస్థితులు ప్రస్తుతం హుజురాబాద్ లో కనిపిస్తున్నాయి.

**- చెక్కుతో రాజకీయాలకు చెక్ :** హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలు సాధారణ ఎన్నికల కంటే రసవత్తరంగా సాగుతున్నాయి. ఆరోగ్యమంతమైన జీవితం జీవించేందుకు ప్రారంభమైన వాకింగ్ ప్రస్తుతం రాజకీయ రంగు పులుముకొని రాజకీయాలకు చిరునామాగా మారుతుంది. అధ్యక్ష పదవికి ముగ్గురు వ్యక్తులు పోటీ పడగా వారిలో ఒక వ్యక్తి మిగతా ఇద్దరు అభ్యర్థులను పోటీ నుండి విరమింప చేసేందుకు ఏకంగా 1,50,000 రూపాయలను అసోసియేషన్ కు అందజేశారు. దీంతో పోటీలో ఉన్న మరో ఇద్దరి అభ్యర్థులను పోటీ నుండి తప్పుకోవాలని పట్టణానికి చెందిన ప్రముఖులు (వాకర్స్) అభ్యర్థులపై ఒత్తిడి పెంచినట్లు పుకార్లు షికారు కొడుతున్నాయి. ప్రముఖుల వ్యత్తులకు తలగిన ఇద్దరు అభ్యర్థులు తప్పనిసరై తమ అభ్యర్థిత్వాన్ని విరమించుకున్నారు. దాంతో అధ్యక్ష పదవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించుకున్నారు.

**- ఖరీదైన ఎన్నికలకు చిరునామా హుజురాబాద్ :** దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక వ్యక్తిని టార్గెట్ చేసి వేలకోట్ల రూపాయల నిధులను వెచ్చించి ఒక ఎన్నికను అత్యంత ఖరీదైన ఎన్నికగా మార్చిన చరిత్ర హుజురాబాద్ ప్రాంతానికి ఉంది. అదే తరహాలో ఒక అసోసియేషన్ ఎన్నిక కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి సైతం హుజురాబాద్ లోనే జరగడం విశేషం. అధ్యక్ష పదవి కోసం ఓ వ్యక్తి బహిరంగంగానే రూ లక్ష 50 వేల చెక్కును ఇవ్వడం పట్ల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

**- వాకర్స్ కు బంపర్ ఆఫర్ :** వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వాకర్స్ కు బంపర్ ఆఫర్లు ప్రకటిస్తున్నారు. ఎన్నికల కోసం విందులే కాకుండా టూర్లు సైతం ఏర్పాటు చేస్తుండడం ఈ ఎన్నికల ప్రభావం ఏ మేరకు ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ అధ్యక్ష పదవి ఎన్నిక పట్ల కొంతమంది వాకర్స్ అసహనంగా ఉన్నట్లు తెలిసింది.

## అందాల పోటీలు ప్రారంభించడం కాదు.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, మే14( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలను ప్రారంభించడం మానుకొని రైతుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో అకాల వర్షం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. రైతులు పూర్తిస్థాయిలో కోతలు జరిగినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతుల కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెప్పారని అన్నారు. రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వడం పక్కన పెడితే కనీసం కొనుగోలు చేసే దుస్థితి కూడా లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి నష్టం వచ్చిన పరవాలేదని కెసిఆర్ ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలలో ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసి రైతన్నలు ఏడుస్తున్నారని అన్నారు..కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలతో తెలిసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపైనే ఆరబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

**ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త మల్లన్న**

**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి) ,, మే 14:**
మధ్య భారతంలో ఆదివాసులపై జరుగుతున్న మారన కాండను నిలిపివేయాలని, అమాయకపు ఆదివాసులకు అండగా నిలవాలని నేటి సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించే శాంతియుత ర్యాలీలో వివిధ పార్టీల నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు మేధావులు, బుద్ధి జీవులు, కార్మికులు, కర్షకులు, లాయర్లు, డాక్టర్లు, టీచర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



# విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**మండల విద్యాధికారి హేమలత**





**జమ్మికుంట, మే14( ప్రజాజ్యోతి ):**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి హేమలత ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు విద్యార్థులకు కరాటే, డ్యాన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వాటిపై 15 రోజులపాటు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పిల్లలకు సృజనాత్మకత, సామాజిక నైపుణ్యం టీం వర్క్ నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వేసవిలో విద్యార్థులు విద్య నైపుణ్యాన్ని మర్చిపోకుండా మెరుగుపరచుకుంటారని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కొరకు వినూత్నంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నామని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రైతులు అధైర్య పడొద్దు అండగా ఎమ్మెల్యే విజయ రామారావు

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 14:**
రైతులు అధైర్య పడవద్దని అండగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఉన్నారని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిలు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు పాలు గ్రామాల్లో గల వారి కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు చిగురుముదురు కురుస్తున్న వర్షాలకు తడిసిన వడ్ల పై ఉప్పు నీరు చల్లడం వల్ల రంగు మారకుండా ఉండి వరి తేజవంతంగా ఉంటుందని చిన్న చిట్కా పాటించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మునీర్ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సొన్నాయి తెంకం శివరామకృష్ణ మార్కెట్ డైరెక్టర్ రామచంద్రం కానుగంటి రవి తదితరులు ఉన్నారు.



# ఘనంగా కావటి రవి కుమార్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి ),మే 14:**
కావటి రవి కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనిస్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస వృత్తి విద్యా శిక్షణ కేంద్రానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ మేరకు బుధవారం మంథని గంగాపురి ఎక్స్ రోడ్ అధితి టౌన్ షిప్ , వి ఆర్ ప్రమోటర్స్, డెవలపర్స్ ఛైర్మన్ కావటి రవి కుమార్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి పట్టణం ఆదర్శనగర్ లోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస వృత్తి విద్యా శిక్షణ కేంద్రంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కావటి రవి కుమార్ సహాకారంతో వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు గంగాపురి ఎక్స్ రోడ్ అధితి టౌన్ షిప్ , వి ఆర్ ప్రమోటర్స్, డెవలపర్స్ సెల్స్ మేనేజర్, దార మధు, వి ఆర్ మంథని సైట్ ఇంచార్జ్ మిరలా సురేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గం ఆర్టిఐ రిపోర్టర్ కాశిపేట శ్రీకాంత్, స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస వృత్తి విద్యా శిక్షణకేంద్రం ఇంచార్జ్ దూడపాక సురేష్, ఉపాధ్యాయురాళ్ళు స్వరూప, సౌజన్య, స్రవంతి లు పాల్గొన్నారు.




# రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి

**జమ్మికుంట, మే14 (ప్రజాజ్యోతి ):**రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన జమ్మికుంట రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది..ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సొన్భద్ర జిల్లా పిపరి గ్రామానికి చెందిన రామశంకర్ వయస్సు 45 సంవత్సరాలు కూలి పనిచేయడానికి చెన్నై కి వెళ్ళుటకు గాను మీర్జాపూర్ రైల్వే స్టేషన్ లో సంఘమిత్ర ఎక్స్ప్రెస్ రైలు ఎక్కి గ్రామస్తులు అయిన మోహన్, విజయకుమార్ ల తో కలిసి ప్రయాణం చేయుచుండగా మార్గమధ్యలో బిజిగిరి షరీఫ్ - జమ్మికుంట రైల్వేస్టేషన్ ల మధ్య సైదాబాద్ గ్రామ సమీపంలో ప్రమాదావశత్తు రైలు కింద పడగ అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు.. ఈ విషయం అతని కుటుంబ సభ్యులకు తెలియ పరిచి మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి మార్చారిలో భద్రపర్చనైనదన్నారు. మృతునికి భార్య ముగ్గురు కొడుకులు ఉన్నారు.



## చిన్ననాటి మిత్రుని పెళ్లిలో సందడి చేసిన స్నేహితులు

**సుల్తానాబాద్ మే 14 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో 2009 , 2010 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఆరెపల్లి రాజేందర్ సాయిని హారిక వివాహం సందర్భంగా కమాన్ పూర్ మండలంలోని లక్ష్మీ గార్డెన్లో జరిగిన వివాహ మహోత్సవానికి పలువురు ప్రజా ప్రతినిధులు హాజరుకాగా చిన్ననాటి మిత్రులు కేక్ కట్ చేసి గిఫ్టును అందజేసి వివాహ మహోత్సవం సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు పలువురు ప్రజా పతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**కోనరావుపేట:మే.14(ప్రజా జ్యోతి)**రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే సెస్ లక్ష్యమని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తిలో నూతనంగా ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.రైతులకు కరెంటు సరఫరాలో ఎటువంటి సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సెస్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ దివ్య,లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం,సెస్ కాంట్రాక్టర్ జీవన్‌గౌడ్,గ్రామరైతులుమీనయ్య,శ్రీనివాసరెడ్డి,తిరుపతి,బాపురెడ్డి,తిరుపతి ,అంజయ్య,నరేందర్.దేవయ్య ,సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 425 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత

**కరీంనగర్ క్రైం,మే 14 ,ప్రజాజ్యోతి:**అక్రమంగా 425 గ్రాముల ఎండు గంజాయి రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని బుధవారం కరీంనగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు,ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కరీంనగర్ అర్బన్ ఇన్స్పెక్టర్ జి.రాము మాట్లాడుతూ గోదాం గడ్డ ప్రాంతానికి చెందిన తమ్మడి పృథ్వీ రాజ్ అనే యువకుడు విశాఖపట్టణం నగరం నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసి నగరంలోకి తీసుక వస్తున్న 425 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు,గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్న పల్సర్ వాహనాన్ని సీజ్ చేసి పృథ్వీ రాజ్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు,ఈ దాడుల్లో ఎస్ఐ.ఇషాక్ పాషా,హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి,కానిస్టేబుల్ మహేష్,జగన్,రాము,శంకర్ పాల్గొన్నారు.



# జెమిలి ఎన్నికలతో దేశం మొత్తం లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు

## వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో దేశానికి ఎంతో మేలు

**కరీంనగర్ బ్యూరో, మే 14, (ప్రజాజ్యోతి):** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. "ఒక దేశం , ఒక ఎన్నిక " అంశంపై బిజెపి వన్ నేషన్ వన్ ఎలక్షన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, కో కన్వీనర్ లు మాడ వెంకట్ రెడ్డి , వాసాల రమేష్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని కెమిస్ట్ భవన్లో మేధావులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై తమ అభిప్రాయాలను తెలియజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి , ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించారనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిపై 2017లో నీతి ఆయోగ్ తగిన కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిలి ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ,అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర




ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన చేసిందన్నారు..కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయన్నారు.. అందుకే జెమిలి ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలందరినీ ఏకాభిప్రాయానికి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ మేయర్ సునీల్ రావు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు ,మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మాట్లాడారు. . ఇట్టి సమావేశానికి ముందుగా పహల్గం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారికి, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన సైనికులకు ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ , బంగారు రాజేంద్ర ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన పల్లి ప్రవీణ్ రావు , మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్, కో కన్వీనర్ లు , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి

## -టీపీసీసీ అబ్జర్వర్ ముక్సుధ అహ్మద్



**పరకాల, మే 14, ప్రజా జ్యోతి:** బుధవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ ముక్సుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాడర్ బేసిక్ ఎన్నికలతే పార్టీకి పునాది అని,సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యమని



అన్నారు. సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి అన్నారు.గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తాం అని,క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని తెలిపారు.క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు, గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు

## మహమ్మద్ ముజాహిద్



**కోరుట్ల మే 14 ప్రజాజ్యోతి ప్రతినిధి:** దేశానికి వెన్నెముకగా నిలిచే రైతులు తమ పంటను రోడ్లపై ఎండబెట్టడం వల్ల అనేక ప్రమాదాలకు దారితీస్తున్నట్లు యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో రోడ్లపై వడ్లు ఎండబెట్టే ప్రక్రియ వల్ల వాహనదారులకు ప్రమాదకరంగా మారుతోందని, దీనివల్ల ప్రాణనష్టాలు కూడా సంభవిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వమే ముందుకు వచ్చి రైతులకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని మహమ్మద్ ముజాహిద్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రైతులు తమ పంటలను సురక్షితంగా ఎండబెట్టేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. రైతులు, అధికారులు, ప్రజలందరూ కలిసికట్టుగా చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ఆంజనేయ స్వామికి విలక్కి పూజ ఘనంగా



**నర్సంపేట, ప్రజాజ్యోతి:** నర్సంపేట గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో మూడవ రోజున దేవాలయంలో విశ్వశాంతికై కేరళ తాంత్రిక ఆచార్యన్ బ్రహ్మశ్రీ కే. ప్రదీప్ కుమార్ ఆచార్య తంత్రి కేరళ సంప్రదాయ తంతు ఆంజనేయ విలక్కి పూజ ముగ్గులతో తీర్చి దిద్ది దీపానికి పుష్ప పూజాదికలు భాజా భజన్త్రీల మధ్య ఘనంగా పూజాడికలు జరిగాయి. చివరి రోజు గట్టు నారాయణ చార్యులు దేవి ఉపాసకులు తంత్రి ప్రదీప్ ఆచార్య ఘన సన్మానం చేశారు, మూడు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమం లో వికాస తరంగిణి వారి విష్ణు పారాయణం చేసినందులకు అందరికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ తంత్రి మాట్లాడుతు దేశ ప్రజలు కుటుంబానికి సుఖ సంతోషాలతో ఉండాలని ఇట్టి యాగ హెూమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు, భక్తులు మాలధారులు అగ్నిగుండా ప్రవేశం చేశారు అందరూ సహకరించిన అందరికి మంగళాశాసనాలు చెప్పారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ తో కార్యక్రమం సుసంపన్నంఐనది.

# దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు జోహార్లు

## -యువ నాయకులు బోడ హరినాయక్



**సంగెం,మే14(ప్రజాజ్యోతి):** దేశరక్షణ లో పెనుగొండ నియోజకవర్గం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ వీర సైనికుడు అమరుడు అయి ప్రాణాలను అర్పించారని హరి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోడ హరి నాయక్ మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుడు మురళి నాయక్ వీర మరణం పట్ల తెలుగు ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.భారత ఆర్మీ వీర జవాన్ అయిన మురళీ నాయక్ కుటుంబ సభ్యులకూ దేవుడూ మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ పరుస్తూ,పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీ నాయక్ ఈ దేశానికి అందించిన సేవలు మరువలేనివని,యుద్ధ భూమిలో ఒరిగిన మురళీ నాయక్ "రక్తం"భరత మాత నుదిటి నా అద్దిన కస్తూరి తిలకం"అని,భారతమాత ఒడిలో యుద్ధం చేస్తూ ఒరిగిన మన తెలుగు వీర సైనికుడికి హరినాయక్ నివాళీర్పించారు.

# మామిడి రైతుల కంట కన్నీరు

- జగిత్యాల మామిడి మార్కెట్లో వ్యాపారుల చెప్పిందే వేదవాక్కు
- మార్కెటుకు మామిడి కాయలు తెచ్చిన రేటు లేక లబోదిబో అంటున్నా రైతులు
- వ్యాపారుల సిండికేట్ తో నిండా మునిగిపోతున్న మామిడి రైతులు
- తెచ్చేముందు ఒక రేటు మార్కేట్ కు మామిడికాయ తీసుకోచ్చిన తరువాత ఒకరేటు
- తర్వాత మామిడికాయ ఎందుకు పనికి రాకుండా చేస్తున్నవైనం.
- అమ్మబోతే అడవి కొనబోతే కొరివి దిక్కుతోచని పరిస్థితుల్లో మామిడి రైతన్నలు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



జగిత్యాల,మే 14, (ప్రజాజ్యోతి)

యాడాది కష్టపడి మామిడి పంటను పండించి మామిడి రైతులు పంటను మార్కెట్ కు తీసుకువస్తే రైతులను వ్యాపారులు సిండికేట్ తో వ్యాపారులందరూ ఒకటై తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. జగిత్యాల మ్యాంగో అం టేదేశంలో చాలా పేరుగాంచింది. జగిత్యాల మ్యాంగో అంటే ఒక ట్రెండ్. ఇంత పెద్ద మార్కెట్ అయినా కానీ రైతులకు మాత్రం జేబు చిల్లు పడేలా ఉంది. దీనిపై మార్కెట్ అధికారులు కార్యదర్శి మార్కెట్ కమిటీ వారు తగు శ్రద్ధ వహించి రైతులకు తగు రేటు ఇప్పించి న్యాయం చేయాలని రైతులు కోరుకుంటున్నారు. సంవత్సరకాలం కాపాడి పండించిన మామిడి పంటను జగిత్యాల మార్కెట్ కు తీసుకు వస్తే వ్యాపారులందరూ ఒక్కటై సిండికేట్ ఏర్పడి రేటు తగ్గించి కొంటున్నారు.ఇలా చేయడం వల్ల రేటు లేక మామిడి రైతులు మామిడి కాయలు వదిలి వెళ్తున్న పరిస్థితి జగిత్యాల మామిడి మార్కెట్లో నెలకొంది.గత ఐదు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టాలలో కొట్టి మిట్టాడుతున్నారు. రెక్కడితే కానీ డొక్కాడని పరిస్థితి మామిడి రైతులది.మామిడి పంట రేటు లేక నష్టాలు పాలు కాగా ఈ సంవత్సరం మొదటి నుండి మంగు, నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత చాల తక్కువగా వచ్చింది. గత రెండు సంవత్సరాలుగా వాతావరణ పరిస్థితుల కారణంగా మామిడి పంట రేటు లేక నష్టాలు పాలు కాగా ఈ సంవత్సరం మొదటి నుండి మంగు, నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత చాల తక్కువగా వచ్చింది. దీంతో మార్కెట్లో వ్యాపారులు సిండికేటు అయి రేటు పెట్టకపోవడంతో రైతులు ఎవరితో చెప్పుకోలేక తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరు అవుతున్నారు. గతంలో జాతీయ మార్కెట్లో జగిత్యాల మామిడి చోటు దక్కింది. కొన్నేళ్లుగా దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలోని వివిధ మార్కెట్లలో జగిత్యాల ప్రాంతానికి చెందిన మామిడి పండ్లకు ముంచి గిరాకీ ఉండేది. ఉత్తర ప్రదేశ్, హర్యాన, చండీఘర్, రాజస్థాన్, ఢిల్లీ, ఆగ్రా, బంగ్లాదేశ్, కాశ్మీర్, మధ్యప్రదేష్ తో పాటు, దక్షిణాదిన ఉన్న కేరళలోను జగిత్యాల మామిడికి మంచి గిరాకి ఉండడంతో లారీలలో, రైళ్లలో రవాణ కాగా సుమారు ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారంతో ఉత్తర తెలంగాణాలోనే అత్యంత కీలకమైన మామిడి మార్కెట్గా జగిత్యాల మార్కెట్ గా మంచి పేరు ఉండేది.ఏటా వందల కోట్ల వ్యాపారం జరిగిన జగిత్యాల మామిడి మార్కెట్ సీజన్లో ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుండేది ఏప్రిల్ నెల నుండి జూన్ చివరి వారం వరకు కొనసాగే మామిడి సీజన్లో నిత్యం జగిత్యాల మార్కెట్ నుండి పెద్ద సంఖ్యలో మామిడి కొనుగోలు జరుగుతోంది. కొనుగోలు చేసిన మామిడిని దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు రవాణ చేస్తుంటారు గతంలో జగిత్యాల మార్కెట్ నుండి వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగినట్లు మార్కెట్ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రతి సీజన్లో వందల వెయిల సంఖ్యలో లారీలలో మామిడి రవాణ అవుతుండేది.జిల్లా నుండి అదిలాబాద్, చెన్నూర్, నిర్మల్, మంచిర్యాల, హుస్నాబాద్, పెద్దపల్లి తదితర ప్రాంతల నుండి రైతులు జగిత్యాల మామిడి మార్కెట్లో మామిడికాయల విక్రయాలు జరుపు తుండేవారు. జిల్లాలో అరవై వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉండగా, జగిత్యాల డివిజన్లోనే 70శాతం మామిడి తోటలు ఉండటం గమనార్హం దీంతో జగిత్యాల ప్రాంతం మామిడి పంటకు జిల్లాలోనే తెలంగాణలోనే పేరుగాంచింది. వ్యాపారుల సిండి కేట్ తొ రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది.జగిత్యాల మార్కెట్లో సీజన్ ప్రారంభం అయిన నాటి నుండి మామిడి కాయలు చిన్నగా మచ్చలు ఉండడంతో కాయకు రేటు పెట్టడం లేదు.అంతే కాకుండా వ్యాపారులు సిండికేట్ కావడం రైతులు తెచ్చిన మామిడి కాయలకు రేటు పెట్టక పోవడం జరుగుతుంది, మొదట రైతు మార్కెట్కు వచ్చి కొన్ని కాయలు వ్యాపారులకు చూపెట్టి విటికి ఎంత రేటు పెడుతవు అని అడిగి రేటు మాట్లాడుకోని పోయి మామిడి కాయలు తెచ్చినంక మొదట అనుకున్న రేటు వ్యాపారి పెట్టడం లేదు, దీంతో ఆ రైతు మామిడి కాయలను ఎమి చేయాలో తెలియక తక్కువ రేటుకు వ్యాపారులకు ఇచ్చిపోతున్నారు. వేరే వ్యాపారికి విక్రయిందామంటే అందరు సిండి కేట్ కావడంతో వేరే వ్యాపారి కొనే పరిస్థితి లేదు. దీంతో మామిడి రైతులు చేసేది లేక తక్కువ రేటుకు అమ్ముతున్నారు. కొందరు రైతులు మామిడి కాయలు రేటు లేక మార్కెట్ లో నే వదిలి వెల్లుతున్నారు. జగిత్యాల మార్కెట్ లో వందల కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్న జగిత్యాల మామిడి మార్కెట్లో సమస్యలు తిష్టవేశాయని చెప్పక తప్పదు. దేశంలోని వివిధ ప్రాంతాలకు సరుకు వెలుతున్నా ఇక్కడ మాత్రం రైతులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ధర నిర్ణయంలో వ్యాపారులదే హావా మామిడి కాయ ధర నిర్ణయంలో వ్యాపారులే కీలక పాత్ర పోషిస్తున్నారు. రైతులు, తోటల గుత్తదారులు కొన్ని కాయలను తీసుకొని మార్కెట్లోని వ్యాపారులను సంప్రదిస్తున్నారు. కాయలను పరిశీలించిన తదుపరి వ్యాపారులు ధర నిర్ణయం చేస్తున్నారు. ధర నిర్ణయం తదుపరి రైతులు, గుత్తదారులు కాయను తెంపుకొని వ్యాపారుల వద్దకు తీసుకొని వస్తుండగా, కాయ చిన్నగా ఉందని, తేమ ఉందని చెబుతూ నాలుగు నుండి ఐదుశాతం పది శాతం వరకు కోతను విధిస్తున్నారు. దీంతో రైతులు చాలా నష్టపోతున్నారు. బెంగన్ పల్లి కిలోకు మొదటి 40 పైనే ఉండగా ఇప్పుడు 5 నుండి 15 ను చివరకు 20 రూపాయల వరకు ధర పలికింది. ఈ రెండు రోజుల నుండి బెంగన్పల్లి మామిడి కాయలకు 28 నుడి 30 రూపాయలు రేటు పెడుతున్నారు. క్వింటాళ్లు కొనుగోలు చేసి 90 కిలోల కొనుగోలు చేసినట్లుగా చెబుతున్నారు.అలాగే 4శాతం,10 శాతం వరకు క్యాష్ కటింగ్ చేయడంతో రైతులు తీవ్రంగ నష్ట పోతున్నారు.

**ఓపెన్ మార్కెట్ చేస్తే రైతులకు లాభం**


మార్కెట్ అడితిదారులు మార్కెట్లోగా ఓపెన్ మార్కెట్ చేస్తే రైతులు లాభపడే అవకాశాలున్నాయి. రైతులు, గుత్తదారులు తమ కాయను మార్కెట్కు తరలించి, బహిరంగ వేలం నిర్వహిస్తే రైతులకు అధిక ప్రయోజనం చేకూరే పరిస్థితులున్నాయి. కాయను బట్టి ఇష్టపడే వ్యాపారులు వేలంలో పాల్గొనే అవకాశం తద్వార గిట్టుబాటు ధర లభించే అవకాశాలుంటాయి.అయితే ప్రస్తుతం మార్కెట్లో అందుకు విరుద్ధం పరిస్థితులున్నాయి. రైతులు వ్యాపారుల చుట్టు తిరిగి పంటను విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెటింగ్ శాఖాధికారులు ఓపెన్ మార్కెట్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది.

**తకుపట్టి ఇవ్వకుండా తెల్ల కాగితంపై ఇస్తూ మార్కెట్ ఫీజ్ ఎగవేత?**

జగిత్యాల మార్కెట్ లో కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్నా మార్కెట్ కు మాత్రం అనుకున్న స్థాయిలో రుసుము రావడం లేదు వంద కోట్ల మామిడి కాయలను వ్యాపారులు కొనుగోలు చేశారు. కాగా మార్కెటింగ్ శాఖ నిబంధనల ప్రకారం సరుకు కొనుగోలు విక్రయంపై సుంకం మార్కెట్కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే వ్యాపారుల నుండి సుంకం వసూలు సరిగా అవుతున్న దాఖలాలు లేవు. గతం లో కూడ దాదాపు కోట్ల రూపాయల వ్యాపారం సాగిన మార్కెట్కు వచ్చిన ఆదాయం అతితక్కువగా ఉండటం గమనార్హం. ఈ లెక్కల ప్రకారం గమనిస్తే మార్కెట్ ఫీజు వ్యాపారుల జేబులోకి వెళ్తున్నది అన్న విషయం స్పష్టమవుతోంది.అలాగే మార్కెట్లో అసౌకర్యాలు తిష్ట వేశాయి, తెలంగాణ లోనేఅతి పెద్ద మామిడి మార్కెట్ గుర్తింపు పొందుతున్నా మార్కెట్లో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. పక్కా పెద్ద నిర్మాణం జరిగినప్పటికి అషేడ్లలో వ్యాపారులు వ్యాపారం చేయడం లేదు. మార్కెట్ కు వచ్చిన రైతులకు మౌళిక వసతులు లేవు, అలాగే దూర ప్రదేశాల నుండి మామిడికాయలను తెంపడానికి వచ్చిన కూలీలకు ఎలాంటి వసతులేవు మంచి నీరు కూడ లేక పోవడం తో రైతులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మామిడి మార్కెట్ లో సౌకర్యాలు నెలకొల్పి, బహిరంగ మార్కెట్ విధానాన్ని ప్రవేశపెట్టి, మార్కెట్ ఫీజును పక్కాగా వసూలు చేస్తే రైతులు, వ్యాపారులు, ప్రభుత్వ శాఖల కు లాభాలు రావడంతో పాటు మామిడి మార్కెట్ అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఎంతగానో ఉంది. దీనిపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి రైతులను రైతులను ఆదుకోవాల్సింది ఆదుకోవాల్సిందిగా రైతులు వేడుకుంటున్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మల్లారెడ్డి రైతు జగిత్యాల**



గత కొన్ని సంవత్సరాలుగా మామిడి తోటల్లో తీవ్రంగా నష్టపోతున్నాం, మామిడి తోట దున్నిన రూపాయలు,ఎరువులు, మందులకు పెట్టిన డబ్బులు వచ్చే పరిస్థితులు లేవు. ఈ సంవత్సరం తోటలకు అనుకున్న స్థాయిలో మామిడి రాలేదని వచ్చిన కొద్దిపాటి దిగుబడి వ్యాపారుల కుమ్మక్కుతో రేటు లేక తక్కువ రేటుకు అమ్మడం జరిగింది, రేటు గిట్టుబాటు కాక కాయలు పడేసి రావడం జరిగిందన్నారు. కాగా మామిడి రైతులను ఆదుకోవాలని లేనిచో మామిడి రైతులు నష్టాలు భరించలేకపోతున్నారని మామిడి తోటలోని చెట్లను తొలగించే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు.

## దీన స్థితిలో మామిడి రైతులు

**బొజ్జ లక్ష్మీనరసయ్య, మామిడి రైతు నాచుపెల్లి,జగిత్యాల**



జగిత్యాల మామిడి మార్కెట్లో వ్యాపారులు ప్రజాప్రతినిధులు అధికారులు ఒకటి కావడంతో మామిడి రైతులు అన్ని విధాలుగా మోసపోతున్నారు ఈ సంవత్సరం పరిస్థితుల్లో మామిడి పూత వచ్చి రాలిపోవడం వచ్చిన పూత ఆగి కాత దిగుబడి తక్కువగా వచ్చింది వచ్చిన మామిడికాయ లను వ్యాపారులు, గుత్తా దారులు రైతుల వద్దకు వచ్చి ధర ఎక్కువగా పెడతాం అని మాకు చెప్తే. మామిడికాయలు తెంపుకొని మార్కెట్ కు తీసుకువెళ్తే పోయిన తర్వాత కిలోకు 20 రూపాయల లోపు రేటు పెడుతున్నారు. చేసేది ఏమీ లేక ఎంతకొ కొంతకు అమ్ముకొని కన్నీటితో ఇంటికి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్లో వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చిన రేటు పెడుతూ వ్యాపారులు సిండికేట్ గా ఉండి వేరే దగ్గరికి వెళితే కొనకుండా చేస్తూ మామిడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారు చెప్పిన రేటుకే ఇచ్చిన తర్వాత మార్కెట్ తకపట్టి ఇవ్వకుండా ఒక తెల్ల కాగితంపై రాసి ఇస్తూ దానిలో రాటన్ చాటాన్ క్యాష్ కటింగ్ అని రాసి ఇస్తూ దుకాణం పేరు లేకుండా తెల్ల కాగితం పై రాసి ఇస్తూ ప్రభుత్వానికి తకపట్టిద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా వారి జేబుల్లోకి నెట్టుకొని మామిడి రైతులను నిండా ముంచేస్తున్నారు గత కొన్ని సంవత్సరాల నుండి ఇలా చేయడం మూలంగా ఇలా నష్టపోతున్నాము. మామిడి తోట దున్నిన కూలీలు ఎరువులు మందుల డబ్బులు ఈ సంవత్సరము తోటకు రాలేదని, చిన్న కొద్దిపాటి దిగుబడితో వ్యాపారుల కుమ్మక్కుతో రేటు తక్కువకు తీసుకున్నారు. ఇలా జరిగితే మామిడి చెట్లను తీసేసే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు.